




ప్రజలకు సేవలు అందించాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: నగర పాలక సంస్థ అన్ని విభాగాల సమన్వయంతో పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా కషి చేద్దామని కమిషనర్ వికాస్ మర్మత్, ఆకాంక్షించారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయంలో జాతీయ జెండాను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, విభాగాల అధికారులు, ఇండోర్, అవుట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఎందరో మహానుభావుల పోరాట ఫలితంగా ఏర్పడిన గణతంత్ర భారతావనిలో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో భాగంగా నవరత్నాల పథకాల ద్వారా జిల్లా అభివద్ధిలో పురోగమిస్తుందని కలెక్టర్ ఎం. హరినారాయణన్ పేర్కొన్నారు. 75 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో అట్టహాసంగా, ఘనంగా జరిగాయి. జెడ్పి ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి, శాసన సభ సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా జడ్జి యామిని, ఎస్ పి తిరుమలేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ రోణంకి కుర్మానాథ్, నెల్లూరు మున్సిపల్ కమీషనర్ వికాస్ మర్మత్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, డి ఆర్ ఓ లవన్న, అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో సాధించిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. వివిధ శాఖల్లో ప్రతిభ చూపిన ఉద్యోగుల కు ప్రతిభా పురస్కారాలు జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా అధికారులు పరిశీలించారు.


గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

75 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. మొదటిగా వందనాలు వందనాలు వీరులారా అంటూ బుజ బుజ నెల్లూరు కు చెందిన శేష ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు చేసిన నత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. తదుపరి జెడ్పిహెచ్ఎస్ దర్గామిట్ట స్కూల్ విద్యార్థులు చేసిన దేశభక్తి గీత నత్య రూపకం స్వాతంత్ర పోరాట ఘట్టాలను కళ్ల ముందుంచారు. తదుపరి కె జి బి వి స్కూల్, కావలి వారి సలాం ఇండియా నత్య రూపకం, జెడ్పిహెచ్ఎస్, బిట్రగుంట విద్యార్థులు చేసిన విభిన్న సంస్కతుల సమ్మిళితమైన భారతదేశ గొప్పతనాన్ని వివరిస్తూ చేసిన భారతీయం నత్య రూపకం వీక్షకుల కరతాళ ధ్వనులకు కారణమైంది. బొడ్డువారిపాలెం కు చెందిన ఓవెల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు సోల్జర్ దీమ్ గా దేశాన్ని అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికుల అమర త్యాగాలను గుర్తుచేస్తూ చేసిన నత్య రూపకం చూపరులను కంటనీరు పెట్టించింది. చివరగా ముత్తుకూరు సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజి విద్యార్థినులు నయన మనోహరంగా, లయబద్ధంగా చేసిన సలాం ఇండియా నత్య రూపకం హుషారును నింపింది. చివరగా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద సమయంలో తీసుకునే రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చేసిన ప్రయత్నం ఆహుతులను ఆలోచింప చేసింది. ఇళ్లలో గ్యాస్ సిలిండర్ లీకేజీ తో మంటలు చెలరేగితే ఎలా ఆర్పివేయాలో ప్రత్యక్షంగా చూపటం, పాడుపడ్డ బావిలో పడిన పిల్లాడిని ఏ విధంగా రక్షించాలో చేసి చూపిన విధానం అందరినీ ఆకట్టుకుంది.

ఆకట్టుకున్న అటవీ,వ్యవసాయ, విద్యాశాఖ శకటాలు

75 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన శకటాల ప్రదర్శన లో అటవీ, వ్యవసాయ, విద్యా శాఖ శకటలు ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో నిలిచాయి. అడవి జంతువులతో సహా అడవిని నేరుగా తీసుకు వచ్చినట్టు అందరినీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దిన అటవీ శాఖ వారి శకటం మొదటి స్థానంలో నిలిచింది. ఓటరు దినోత్సవ శకటం గహ నిర్మాణ శాఖ వారి శకటాలకు కన్సిలేషన్ బహుమతులు లభించాయి.


ప్రథమ స్థానంలో నిలిచిన అటవీశాఖ శకటం

కలెక్టరేట్లో

స్థానిక కలెక్టరేట్లో 75వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని 100 అడుగుల స్థూపం వద్ద జాతీయ జెండాను జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ఆవిష్కరించారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ లవన్న, ఏవో షఫీమాలిక్, జిల్లా స్థాయి అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పీడీ సాంబశివారెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి సుధా భారతి, సమాచార శాఖ డిడి సదారావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న 'ఇంటూరి'

జగన్ మళ్లీ వస్తే భవిష్యత్తే అంధకారం

ప్రజాశక్తి-కందుకూరు: బీసీ సోదర సోదరీమణులు ఇకనైనా కళ్లు తెరిచి, రాష్ట్రంలో తమకు జరుగుతున్న అన్యాయాలను గ్రహించాలని, తెలుగుదేశం పార్టీ బీసీ నేతలు విజ్ఞప్తి చేశారు. పార్టీ పిలుపుమేరకు గుడ్లూరులోని ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్లో గురువారం రాత్రి జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీలు పెద్ద ఎత్తున తరలొచ్చారు. కార్యక్రమానికి విచ్చేసిన నియోజకవర్గ ఇన్ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, జెడ్పి మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, ఇతర నేతలకు ఘనస్వాగతం పలికారు. ముందుగా అంబేద్కర్, పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నేతలు నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా బీసీలు అనేక అవమానాలకు గురవుతూనే ఉన్నారన్నారు. ప్రధానంగా బీసీలపైనే హత్యలు, దాడులు జరిగాయని, లెక్కలేనని అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో బీసీలకు సంబంధించిన లక్షల ఎకరాలను వైసీపీ నేతలు కబ్జా చేసి ఆక్రమించుకున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వంలో బీసీలకు పథకాలు అందడం లేదు, ఎక్కడా రుణాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. బీసీలకు నిజమైన స్వాతంత్రం అంటూ బాలాజీ ఆవేశంగా మాట్లాడారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీల కోసం అమలు చేసిన పథకాలను ఒక్కొక్కటిగా వివరిస్తూ, ఏ పథకం ద్వారా ఏ సామాజిక వర్గానికి ఏ స్థాయిలో మేలు జరిగిందో విడమరిచి చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కూడా అదే విధంగా మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, చిలకపాటి మధు, నాగరాజు, గద్దగుంట శ్రీనివాసులు, కోటేశ్వరరావు, చిత్తారి మల్లికార్జున, మురళి, తదితర నాయకులు పాల్గొన్నారు.

'అనిల్'కు నరసారావుపేటేనా..!

..నెల్లూరు నుంచి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి ..వైసిపిలో అనూహ్య సంఘటన


ఎంఎల్సి చంద్రశేఖర్‌రెడ్డి


వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగర ఎంఎల్ఎ పి.అనిల్‌కుమార్‌యాదవ్‌కు నర్సరావుపేట ఎంపి అభ్యర్థిగా పంపాలని వైసిపి అధిష్టానం నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనిల్‌కుమార్‌ను పిలిచి మాట్లాడినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా నగర వైసిపిలో ఉలికిపాటు మొదలైంది. నెల్లూరు నగర వైసిపి అభ్యర్థులుగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంఎల్సి పి. చంద్రశేఖర్‌రెడ్డి పేర్లు తెరపైకొచ్చాయి. ఈ పరిణామాలు వైసిపిలో ఎలాంటి పరిస్థితికి దారితీస్తుందో చూడాలి. జగన్‌కు అత్యంత విధేయుడైన అనిల్‌కుమార్ సిఎం మాటకు ఎదురు చెప్పే పరిస్థితి కనిపించడం లేదు.

నెల్లూరు నగర వైసిపి ఒక్కసారిగా అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. నెల్లూరు నగర వైసిపి అభ్యర్థిని తానేని, తనను మార్చే ధైర్యం ఎవరికీ లేదని, ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి తప్ప తనను ఎవరూ కదలించలేరని ఇప్పటి వరకు అనిల్‌కుమార్ యాదవ్ చెప్పుకున్నారు. రాజకీయ పరిణామాల నేపథ్యంలో మారిపోయాయి. గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో అనిల్‌కుమార్‌యాదవ్ తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో భేటి అయ్యారు. ప్రస్తుతం నరసారావుపేట ఎంపి వైసిపికి రాజీనామా చేశారు. దీంతో అనిల్‌కుమార్‌యాదవ్‌ను అక్కడ నుంచి ఎంపి అభ్యర్థిగా పోటీ చేయాలని కోరినట్లు తెలిసింది. తనకోసం పోటీ చేయాలని కోరడంతో అనిల్‌కుమార్ సిఎం మాటకు ఎదురుచెప్పలేదని తెలిసింది. మీ ఇష్టం, ఒకటి, రెండు రోజుల్లో చెబుతానని చెప్పినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి మాటకు ఎదురుచెప్పడని, ఆయన నరసారావుపేట నుంచే పోటీలో ఉంటారని చెబుతున్నారు. నెల్లూరు నగర వైసిపి అభ్యర్థులుగా ప్రస్తుత ఎంఎల్సి పి. చంద్రశేఖర్‌రెడ్డి పేరు తెరపైకి వచ్చినట్లు సమాచారం. ఇటీవలే ఎంఎల్సిగా విజయం సాధించారు. సౌమ్యుడిగా పేరు ఉండడంతో ఆయన పేరు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరు లోక్‌సభ వైసిపి అభ్యర్థిగా రంగంలో ఉండనున్నారు. ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రంగంలో ఉంటారని ప్రచారం సాగుతోంది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అంగీకరిస్తే అమె కూడా అభ్యర్థి రేసులో ఉంటారని చెబుతున్నారు. పోటీకి ఆమె సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నెల్లూరు నగరం నుంచి ఇద్దరు అభ్యర్థుల పేరు ఉన్నాయి. మున్ముందు ఎంత మంది తెరపైకొస్తారో చూడాలి. అనిల్‌కుమార్ మాత్రం ఎంపి అభ్యర్థిగా దాదాపు ఖరారైనట్లుగా తెలుస్తోంది.

పలుచోట్ల గణతంత్ర దినోత్సవ వేడుకలు

జనసేన కార్యాలయంలో
ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

75 వ గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి జాతీయ జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, తీగల చంద్రశేఖర్, షేక్ ఆలియా, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

ఓవెల్ మోడరన్ పాఠశాలలో
ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ సరస్వతి నగర్‌లోని ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో జనవరి 26 శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.లీల నాగ శ్రీనివాసరావు అసోసియేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ,ఎస్ .జి. హెడ్, ఎం .ఎస్. ఎ శ్రీహరికోట సైంటిస్ట్ విచ్చేసి, పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఓవెల్ పాఠశాలల చైర్మన్ సి.ఎం.డి. ఆర్ వేణు, జి.ఎం. మహదేవ్, డీ.జీ.ఎం. శ్రీనివాస్ విచ్చేశారు. ఆర్ వేణు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జి ఎం .రమాదేవి, ప్రసాద్ రెడ్డి, సునీల్, వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఇంత విజయ వంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ యు.రమణయ్యనాయుడు కతజ్ఞతలు తెలిపారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీవిద్య, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లావణ్య, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ జంపాని కుమార్‌లు జాతీయ పతాకాలను ఎగుర వేశారు. సచివాలయాలల్లో గ్రామ సర్పంచ్ లు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. షేక్. అహ్మద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తహశీల్దార్ ఆఫీస్ వద్ద తహశీల్దార్ సుందరమ్మ జాతీయజెండా ఎగురవేసిన సందర్భంగా జెడ్‌పిటిసి ఇంటూరి భారతి పొట్టిశ్రీరాములు, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు మిఠాయిలు, చాక్లెట్లు పంచారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసయ్య, విఆర్ఒలు వైసీపీ సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు సుంచి ఎంపీటీసీ సవడబోయిన యానాది, పరిటాల విరాస్వామి విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సైదాపురం

గణతంత్ర దినోత్సవ వేడుకలను, మండల కేంద్రమైన ప్రభుత్వ ప్రధాన కార్యాలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేసి సిబ్బంది తో కలసి గౌరవ వందనం చేశారు. అతే విధంగా పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చల్లా వాసు తన సిబ్బందితో కలసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్కూల్ పిల్లలకు, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంల, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


శేషు హైస్కూల్లో

శేషు హైస్కూల్లో
ప్రజాశక్తి-నెల్లూరు

75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నెల్లూరు లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో బుజ బుజ నెల్లూరు లోని శేషు హై స్కూల్ చిన్నారులు స్వాతంత్ర్య సమర యోధులకు వందనాలు అర్పిస్తూ చేసిన నత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. స్వాతంత్ర్యవీరుల వేషధారణ, సంప్రదాయ వస్త్రధారణతో, కోలాటాలు,బుట్టలు, చక్రాలు, జెండాలతో దేశభక్తి ఉప్పొంగే విధంగా నర్తించిన చిన్నారులను కలెక్టర్ జ్ఞాపికతో అభినందించారు

విశ్వ సాయి కళాశాలలో

విశ్వ సాయి జూనియర్ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ ఎస్ సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ తో పాటు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, అధ్యాపకత సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్య జూనియర్, డిగ్రీ, పీజీ కాలేజీలో

ఆదిత్య డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి పుల్లయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఆదిత్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ అకాడమిక్ డైరెక్టర్ తానిపర్తి యమునా ప్రియదర్శిని గారు పాల్గొన్నారు. ముందుగా టి యమునా ప్రియదర్శిని జాతీయ జెండాని ఆవిష్కరించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పుల్లయ్య, పీజీ కళాశాల ప్రిన్సిపల్ కె.అంకయ్య, ప్రిన్సిపల్ ఏ శ్రీనివాసరెడ్డి, బి దిలీప్‌లు మాట్లాడారు. ప్రత్యేక అతిథిగా రిటైర్డ్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్ దశరథ రామిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్, పుర ప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పోర్ట్ సిఇఒ జిజె రావు

అదాని కృష్ణపట్నం పోర్ట్‌లో
ప్రజాశక్తి-ముత్తుకూరు

అదాని కృష్ణపట్నం పోర్టులో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కృష్ణపట్నం పోర్ట్ సిఇఒ జిజె రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమ నాటి వీరుల త్యాగాలను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన వారికి సిఇఒ జిజేరావు జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, జి.వేణుగోపాల్, మత్యుంజయరామ్, వెంకటేష్ భాస్కరన్, రాజేష్ రంజన్, వివిధ విభాగాలు హెచ్‌ఒడి పాల్గొన్నారు.

మెప్మా కార్యాలయంలో
ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక మెప్మా కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి రవీంద్ర ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ విశిష్టతను ఈ సందర్భంగా ఆయన వివరించారు. అనంతరం మెప్మా సెకటాన్ని కోలాహలంగా నిర్వహించారు మెప్మాలో అమలుపర్చిన పథకాలు అన్నిటిని శకటంలో తెలియపరిచారు. కార్యక్రమంలో టిఇ లు అంకయ్య, సుధాకర్, సురేంద్ర, కాంతయ్య, హర్షిత, తదితరులు పాల్గొన్నారు.


పొదలకూరులో

ప్రజాశక్తి-పొదలకూరు

మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో శుక్రవారం ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక తహశీల్దార్ వీర వసంతరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నగేష్ కుమారి, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయజెండాను తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఎగురవేశారు. అనంతరం పట్టణంలోని పెద్దబజారులోని శ్రీ పొట్టిశ్రీరాములు, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడారు. . కార్యక్రమంలో దామా మల్లేశ్వం రావు, ముచ్చు శీను, నాదెళ్ల వెంకట సుబ్బారావు, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, గోచిపాతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

టిఆర్ఆర్ డిగ్రీ కాలేజిలో
ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించిన ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అందరూ రాజ్యాంగం నిర్దేశించిన అంశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు పెరేడ్ నిర్వహించారు.

ఎండి ఆధ్వర్యంలో
ప్రజాశక్తి-కందుకూరు.

భారత దేశ 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం కూడలిలో ఎఎడి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం జరిగింది. ముందుగా భారత రత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గాండ్లహరిప్రసాద్, గేరాచిరంజీవి, తదితరులు హాజరయ్యారు.

ప్రజలందరికి శుభాకాంక్షలు"
ప్రజాశక్తి-కందుకూరు


నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి

కందుకూరు పురపాలక సంఘంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవం లో ఎమ్మెల్యే మాను గుంట మహీధర్ రెడ్డి పాల్గొని మాట్లా డారు. రెండు శతాబ్దాలకు పైగా బ్రిటీష్‌వారి చెరలో మగ్గిన మనకు ఎందరో మహానుభావుల త్యాగఫలంతో ఆగస్టు 15,1947న స్వాతంత్ర్యం సిద్ధించిం దన్నారు. కార్యక్రంలో కమిషనర్ ఎస్ మనోహర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరు లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముువ్వన్నెల జెండా శుక్రవారం ఎగరవేసి మిఠాయిలు పంచారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, తహశీల్దార్ సూర్య నారాయణ సింగ్ ,వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ మారుతీరావు ,పోలీస్ స్టేషన్లో నూతన సీఐ ఎస్ఐ డివి సుబ్బారావు బి లక్ష్మణరావు, విద్యుత్ వేయి పి శ్రీనివాసులు, విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ శ్రీనివాసులు, సచివాలయాల్లో కార్యదర్శి మహేష్ సర్పంచ్ శంకరు జెండా ఎగరవేశారు.

శ్రీసాయి పాఠశాలలో
ప్రజాశక్తి -ఉలవపాడు

మండలం కేంద్రమైన ఉలవపాడులో శ్రీ సాయి పాఠశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కేశవరం వెంకట శేషమ్మ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎల్. మౌనిక,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో

75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉలవపాడు మండల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల్లో, కళాశాలలో పాఠశాలలు సచివాలయ పరిధిలోని వాడవాడల్లో శుక్రవారం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

ఉత్తమ ఏడిఏగా బ్రహ్మయ్య
ప్రజాశక్తి-వలేటివారిపాలెం

పశు వైద్య శాఖలో విశిష్ట సేవలు అందించి నా ఏడిఏ బ్రహ్మయ్యకు ఉత్తమ సేవా అవార్డు లభించింది మండలంలో పశు వైద్యశాలలో ఏ డి ఏ గా పని చేస్తున్న బ్రహ్మయ్య కు75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం నెల్లూరులో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు

కార్పొరేట్ శక్తులకు అమ్ముడుపోయిన ప్రభుత్వాలు

-రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక సంఘాల ఐక్యవేదిక

ప్రజాశక్తి–నెల్లూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు అమ్ముడుపోయి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని, ప్రభుత్వాలు స్పందించి ఈ విధానాలను విడనాడకపోతే ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక సంఘాల ఐక్యవేదికలు డిమాండ్ చేశాయి. శుక్రవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ దేశ వ్యాప్తంగా రిపబ్లిక్ దినోత్సవం రోజు అఖిల భారత కిసాన్ మోర్చా వినూత్నమైన రీతిలో నిరసన తెలియజేయాలని పిలుపు నిచ్చింది. ఆ పిలుపులో భాగంగా నగరంలో రైతాంగం ఎడ్లబండ్లతో, ట్రాక్టర్లతో, స్కూటర్లతో చేపట్టిన నిరసన ప్రదర్శన శెట్టిగుంట రోడ్డు సెంటర్ నుంచి ఆత్మకూరు బస్టాండ్, ముత్తుకూరు రోడ్డు సెంటర్, మాగుంట లే అవుట్, అన్నమయ్య సర్కిల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభాకార్యక్రమానికి రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలకు అనుకూలంగా చట్టాలను రూపొందిస్తున్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరలు లేకుండా, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లను బిగించడం, రూ.60 లక్షల కోట్ల విలువ చేసే వ్యవసాయ ఉత్పత్తులను కార్పొరేట్ శక్తులైన అధాని, అంబానీలకు కట్టబెట్టాలని కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. అదే విధంగా 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లు అమలు చేయాలని భావిస్తుందన్నారు. దీని వల్ల రైతు, కార్మికలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అమ్ముడు పోయిందన్నారు. రైతులకు, కార్మికులకు అనుకూలమైన విధానాలు అమలు చేసేందుకు అనుకూలమైన చట్టాలను చట్టసభల్లో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రానున్న రోజులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించాలని, కార్మికుల చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, వ్యవసాయ, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు మూలి వెంగయ్య, గంగపట్నం రమణయ్య, జొన్నలగడ్డ వెంకమరాజు, ఎస్‌కె షాన్‌వాజ్, ఎస్‌కె బాబు, తుళ్లూరు గోపాల్, ఎం. పుల్లయ్య, సిఐటియు నగర కమిటీ నాయకులు జి. నాగేశ్వరరావు, కె.పెంచలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

'ప్రకాశం'లో నూతన బోధన ప్రణాళిక

ప్రజాశక్తి-కందుకూరు

ఆధునిక నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు నూతన బోధనా ప్రణాళికను ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ అకడమిక్ కమిటీ రూపొందించిందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వెల్లడించారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం కాలేజీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్.సి.సి. పైలెట్ ప్రియంవద, శ్రీ లక్ష్మీ లు ఆహ్వానం మేరకు జెండా వందనం స్వీకరించారు. అనంతరం రామయ్య మాట్లాడుతూ సాంకేతికంగా విద్యార్థుల్లో నైపుణ్యతను పెంచేందుకు టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్, అకడమిక్ ఇన్‌ఛార్జ్ ఎస్.ఎన్ మీరావలి బందం ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నారన్నారు. అకడ మిక్స్‌తో పాటు ఇంటర్వ్యూలలో విద్యార్థులు సాంకేతికంగా బలోపేతం కావాలని ప్రణాళిక ప్రధాన లక్ష్యమన్నారు. కంప్యూటర్ సంబంధిత బ్రాంచిలలో సి.సి ప్లస్, ప్లస్, జావా, పైథాన్ తదితర లాంగ్వేజెస్ లలో విద్యార్థుల పటిష్టతకు హెచ్.ఒ.డి ఎం.ఎం.రాయుడు, సంజిధా, ఎస్.శ్రీనివాసులు, డాక్టర్ కే.సుబ్బారెడ్డి ల బందం రూపకల్పన చేస్తుందన్నారు. ఇసిఇ,ఇఇఇ బ్రాంచీల విద్యార్థులకు హెచ్.ఓ.డి డాక్టర్ రవి కుమార్,డాక్టర్ హనుమంత రావు,కే.శ్రీకాంత్, జి.సురేష్,షరీఫ్, రూప బందం బేసిక్స్, ప్రిన్సిపల్స్ తో కూడిన అంశాలను ఆయా విద్యార్థులకు శిక్షణ ఇస్తారని రామయ్య వివరించారు. అటానమస్ సాధించిన సందర్భంగా స్వయం ప్రతిపత్తి తో ముందుకు సాగేందుకు ఆయా బ్రాంచీలక నుగుణంగా బోధనా సిబ్బందిని బందాలుగా రూపొందించామన్నారు. నేటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వ ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ ప్రత్యేక అధికారి ఈదర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను సర్వీసులో ఉండగా ఇతర జిల్లాల్లో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ చర్చ ఆశ్చర్యపరిచేదన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఫలితాలు, ప్లేస్ మెంట్స్ వివరాలు ప్రత్యక్షంగా చూచిన తర్వాత కరస్పాండెంట్ రామయ్య కషి అనన్యమని ప్రశంసించారు. గ్రీనరీకి మారుపేరుగా ఉన్న కళాశాలను తాను మరింత పచ్చదనం చేసేందుకు సహకరిస్తానని అభయమి చ్చారు. రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల విద్యార్థులు ఈ కాలేజీలో ఉండటం విశేషంగా అభివర్ణించారు. జాతీయ వాటర్ దినోత్సవ సందర్భంగా జరిగిన వ్యాసరచన, వక్తత్వ పోటీలలో విజేతలకు రామయ్య, వెంకటేశ్వర్లు బహుమతులను అందజేశారు. కాలేజీ గ్రీనరీ కి సహకారం అందిస్తామన్న భరోసా కు కతజ్ఞతగా ఎన్.సి.సి విద్యార్థులు, యాజమాన్యం వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ రవికుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు


సర్టిఫికెటు అందజేస్తున్న కంచర్ల రామయ్య

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నందవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు వైసిపి నాయకులు రామ్మోహన్ శుక్రవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని, పౌరులందరూ మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఒంటెద్దు కృష్ణారెడ్డి, ఖాదర్ బాషా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసులకు యూనిఫారం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విధి నిర్వహణలో విశేష సేవలందిస్తూ నిరంతరం శ్రమిస్తున్న ఆత్మకూరు ప్రాంత పోలీసులకు తమవంతు సహకారంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా పింఛా దొరసామయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆత్మకూరు స్టేషన్ పరిధిలోని పోలీసులకు ఆత్మకూరు సిఐ జి.వేణు ద్వారా పోలీస్ యూనిఫారంను శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ జగద్దుమారి.ప్రణీత్ చౌదరి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయిప్రసాద్ పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ సిబ్బందికి యూనిఫారం అందించిన డాక్టర్ ప్రణీత్ చౌదరికి సిఐ వేణు ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ విధి నిర్వహణలో నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు యూనిఫారం అందించినందుకు తనకు సంతోషంగా ఉందని తెలియజేశారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండలం పరిధిలోని తుమ్మలపెంట పంచాయతీ కొత్తసత్రం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బుచ్చుగారి అంకయ్య, కొమరు ఏడుకొండలు, వాయిల మోహన్, ప్రభుకుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పేదల సిఎం వైఎస్ జగన్ : వేమిరెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : పేదల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో ఆరోగ్యశ్రీ కార్డులు, భూహక్కు పత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొని పట్టాలు, ఆరోగ్యశ్రీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోటేశ్వర రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ పెట్లూరి శ్రీనివాసులు రెడ్డి, యువనేత దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి-కావలి : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత అని, బాలలకు స్వేచ్ఛ, విజ్ఞానం కల్పించాలని, విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కావలి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నరహరి హరిబాబు అన్నారు. కావలి సోషల్ రిఫార్మర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం వెట్టి చాకిరీ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నరహరి హరిబాబు మాట్లాడుతూ బాల కార్మికులు పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నారని ముఖ్యంగా ఆసంఘటిత ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల్లో పని చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ సాయి ప్రసాద్, కావలి సోషల్ రిఫార్మర్స్ అధ్యక్షులు చేవూరు చిన్న, కావలి సోషల్ రిఫార్మర్స్ కార్యదర్శి దిలీప్ కుమార్ రాయపాటి, ఆరవిందా కళాశాల ప్రొఫెసర్ కిరణ్ కుమార్, కావలి సోషల్ రిఫార్మర్స్ వైస్ ప్రెసిడెంట్ బాల త్రిపుర సుందరి పాల్గొన్నారు. అనంతరం వెట్టి చాకిరి, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై పోస్టర్ ఆవిష్కరించారు.

కావలిలో 'చైతన్య బస్సు యాత్ర'

ప్రజాశక్తి-కావలి : ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్రలో భాగంగా శుక్రవారం కావలి పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ సెంటర్‌లో "చంద్రన్న కార్మికుల చైతన్య బస్సుయాత్ర" నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సూచనలతో నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు షేక్ షఫీ, పట్టణ అధ్యక్షులు సూతలపాటి శాంతికుమార్‌ల సారథ్యంలో అధిక సంఖ్యలో పాల్గొన్న కావలి టిడిపి శ్రేణులతో కార్మికులు చైతన్యవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. టిఎన్‌టియుసి అధ్యక్షులు రఘురామరాజు మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా కళాకారులతో కార్మికులను చైతన్యపరిచారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట అన్నపూర్ణ నగర్ పాతకోట్ల వీధిలో పైప్ కాలువ నిర్మాణం సిమెంట్ రోడ్డుకు శుక్రవారం మాజీ సొసైటీ అధ్యక్షులు మూలె వినయ్‌రెడ్డి ఎంపిడిఒ ఈశ్వరమ్మ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిపి మండల గ్రాంట్ నుండి సిమెంట్ రోడ్డుతో పాటు పోలీస్ స్టేషన్ సమీపంలో డ్రైనేజీ నిర్మిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో దాదాపు రూ.30లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వివిధ పరిశ్రమల పనులు చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఈశ్వరమ్మ, వైసిపి మండల కన్వీనర్ గానుగ పెంట ఓబుల్ రెడ్డి, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, ఎంపిటిసిలు తిరుపతయ్య, సుభాన్, సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, అక్కులరెడ్డి, పక్కీర్ల డైరెక్టర్ గోడిచర్ల ఎస్సెన్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి 'పల్లె నిద్ర'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టామని జిల్లా పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు, కోవూరు నియోజకవర్గ కేర్ టేకర్ గునుకుల కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం జనసేన పార్టీ కోవూరు నియోజకవర్గ కేర్ టేకర్ గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో "పాదయాత్ర-పల్లెనిద్ర" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ యువత అధికార ప్రతినిధి డేవిడ్ సంగ జగదీష్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జగదీష్ ప్రజలకు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పాదయాత్ర పల్లెనిద్ర కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలో నిర్వహించిన కెప్‌సిఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. మొదటి విజేత అగ్గర్ టీం రూ.30వేలను మండల కో ఆప్షన్ సభ్యుడు సంధాని అందించారు. రెండవ విజేత హోం టీముకు రూ.20వేలు బాయ్ చికెన్ ఓనర్ జమీర్ బాయ్ అందించారు. మూడవ విజేత సుభాని టీంకు షకీల్ అహ్మద్ రూ.10వేలు అందించారు. ఎస్ఐ ప్రసాద్ రెడ్డి నగదు బహుమతులు అందించిన స్పాన్సర్లను కెపిసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం విజేతలకు ఎస్ఐ ప్రసాద్ రెడ్డి మెడల్స్, కప్‌లను అందజేశారు.

'రాష్ట్రంలో దుర్మార్గపు పాలన'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతుందని తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు మువ్వల శ్రీనివాసులు యాదవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కుడితిపాలెం గ్రామంలో ప్రతి ఆదివారం ప్రజల కోసమే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో పాతిపెట్టి జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి బాబు, మండల టిడిపి అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్ యాదవ్, పేమూరు కృష్ణ చైతన్య, అమరేంద్ర రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, ఈదురు చెన్నయ్య, రంగారావు పాల్గొన్నారు.

బిసిల ద్రోహి జగన్ : బొల్లినేని


మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ బొల్లినేని

ప్రజాశక్తి-సీతారామపురం : బిసి ద్రోహి సిఎం జగన్ అని ఉదయగిరి టిడిపి ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకటరామారావు అన్నారు. శుక్రవారం బిసి సాధికార సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గొబ్బిరాయుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ బిసిలకు ద్రోహం చేశారన్నారు. రాష్ట్రంలో బిసిలను మాయమాటలు చెప్పిన జగన్ బిసిలకు ద్రోహం చేశారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ బిసిలకు అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గొల్లగుంటపాడు నుంచి 200 బిసి ఎస్‌సి కుటుంబాలు బొల్లినేని ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గాదినేని ఓంకారం, బిసి సాధికార జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చంచలబాబు, గొల్ల రామకృష్ణ, గంజాం రాఘవేంద్ర, ఏరా కృష్ణయ్య, వెంకట్రావు, రామ్మోహన్, చాగంటి కృష్ణ, బండిమాల, కలిగిరి మండల టిడిపి నాయకులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా ప్రతినిధులు, నాయకులు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రతిఒక్కరి దృష్టిలో పెట్టుకుని అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా మన భారతదేశం రూపొందే విధంగా రాజ్యాంగాన్ని ప్రజలకు అందజేశారని, ప్రతి ఒక్కరూ, ప్రతిక్షణం రాజ్యాంగాన్ని అనుసరిస్తే దేశాభివృద్ధికి పాటుపడిన వారవుతారన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కౌన్సిలర్లు దగుమాట శివకోటారెడ్డి, మహబూబ్ బాషా, సయ్యద్ నౌషద్ బేగం, పుచ్చలపల్లి రాధిక, కొప్పోలు రమాదేవి, పొడమేకల పెంచలయ్య, నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, సయ్యద్ జమీర్ బాషా, ఆంద్రా సుబ్బారెడ్డి, కొండా చినవెంకటేశ్వర్లు, ఈశ్వర్ రెడ్డి, నందవరం ప్రతాప్, బడే నరేంద్రరెడ్డి, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ప్రభుత్వ కార్యాలయాల్లో..

ఎంతోమంది త్యాగాల ఫలితమే ఇవాళ మనం స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నామని ఆత్మకూరు ట్రైనీ కలెక్టర్ సంజనాసింహ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణం లోని ఆర్‌డిఒ కార్యాలయంలో 75వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ జెండా ఎగరవేసి వందనం సమర్పించారు.

ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి కమిషనర్ సయ్యద్ ఖాసీం, ఇంజినీరింగ్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి కోటారెడ్డి, తహశీల్దార్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, వ్యవసాయ శాఖ, ట్రెజరీ, కోర్టు తదితర కార్యాలయాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-సంగం సర్కిల్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో పోలీసులు గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవినాయక్, ఎస్ఐ నాగార్జున రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు ప్రాణత్యాగం చేసిన మహాత్ముల గురించి స్మరించుకున్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.


మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విపిఆర్ విద్యా పాఠశాలలో గణతంత్ర వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు సమీపంలోని కనుపర్తిపాడులో ఉన్న విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విపిఆర్ విద్యా పాఠశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పలు బాషల్లో దేశం గొప్పతనాన్ని చాటే విధంగా స్పీచ్ ఇస్తూ, మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ చేవూరి శ్రీదేవి, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ నర్సారెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ తిరుపతయ్య, విద్యా వనరుల కేంద్రంలో ఎంఇఒ షాహుద్దీన్ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని సచివాలయాలు, పాఠశాలలలో జాతీయ జెండాను ఎగుర వేసి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దారు కార్యాలయం, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఇంకా పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ సచివాలయాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల రెవెన్యూ, ఎంపిడిఒ కార్యాలయ, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినాన్ని గణతంత్ర దినోత్సవంగా జరుకుంటున్నామని తెలియజేశారు. గణతంత్ర దినోత్సవం ఆవశ్యకతను చాలామందికి తెలియకపోవడం దురదృష్టకరమన్నారు. అనంతరం రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. జెవివి నాయకులు గాడి సుధాకర్, సిఐటియు సభ్యులు నాగులూరి వెంకటేష్, జకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి విద్యాసామగ్రిని అందజేస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి-దుత్తలూరు : మండలంలోని తెడ్డుపాడు ఎంపిపి స్కూల్లో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున అధ్యక్షతన శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం పాఠశాల విద్యార్థులకు విద్యా సంబంధించి బహుమతులను అందజేశారు. కమిటీ చైర్మన్ జకరయ్య, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సంయుక్త నృత్య కళానిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత ఆధ్వర్యంలో శుక్రవారం కావలి పట్టణం వాయునందన ప్రెస్‌రోడ్డులో ఉన్న శ్రీనివాస కళ్యాణ మండపంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కావలి పట్టణం, పరిసర ప్రాంతాల్లోని పాఠశాలల విద్యార్థులు పాల్గొని దేశభక్తిని పెంచే పాటలకు నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు పిఎస్ రాజు, ఎస్ చిట్టిబాబులను ఘనంగా సన్మానించారు. నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతులమీదుగా జ్ఞాపికలు, సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో కావలి ప్రముఖ వైద్యులు డాక్టర్.బి.సతీష్, డాక్టర్.విజయ భాస్కర్, డాక్టర్ పి శివ ప్రసాద్, డ్యాన్స్ మాస్టర్లు, ఈ కార్యక్రమానికి సహాయం అందజేసిన దాతలు జి.కళ్యాణి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు దినేష్, దర్శిగుంట.మహేంద్ర, వడ్లమూడి.వెంకటేస్వర్లు - సంతోషం దంపతులు, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి రెడ్‌క్రాస్ ప్రాంగణంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ, రెడ్‌క్రాస్ అధ్యక్షులు వికె శీనానాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మెగారక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరాన్ని నిర్వహిస్తున్న అభయం, టీమ్ సేవియర్స్ సంస్థల నిర్వాహకులు ఇవిఎస్, మోహన్, ప్రణీత్, తదితరులను అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బాధ్యులు డి.రవిప్రకాష్, గంధం ప్రసన్నాంజనేయులు, హరినారపరెడ్డి, స్వర్ణలత, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు డిఎస్‌పి ప్రశంసలు : రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో అభయం, టీమ్ సేవియర్స్ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎం వెంకట రమణ సందర్శించి రక్తదాతలను, శిబిర నిర్వాహకులను అభినందించారు. రెడ్‌క్రాస్, అభయం, టీమ్ సేవియర్స్ సంస్థలకు తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 502 మంది రక్తదానం చేశారు.

ప్రజాశక్తి-విడవలూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దార్ భానుప్రకాష్ జెండా ఎగరవేశారు. విద్యార్థినీ విద్యార్థులకు సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి మండల పరిధిలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో తహశీల్దారు మాధవరెడ్డి వారి సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపిపి ఆలూరి కొండమ్మ ఎంపిడిఒ ఎ వి మోహన్‌రావు వారి సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయం ఆవరణంలో సిఐ శ్రీనివాసరావు వారి సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు గణతంత్ర దినోత్సవం విశిష్టతలను వివరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, కాంట్రాక్టర్ శంకరయ్య, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపిడిఒ కార్యాలయం, రూరల్ పోలీస్‌స్టేషన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశకి-ఉదయగిరి : మండలంలోని ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాలతో పాటు పాఠశాలలలో 75వ గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సివిల్ జూనియర్ కోర్టులో జడ్జి అంజయ్య తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సానా శ్రీనివాస్ రెడ్డి ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఈశ్వరమ్మ, ఎంఇఒ కార్యాలయంలో మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో డీన్ డాక్టర్ టి గోపికృష్ణ ఘనంగా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మండల కార్యాలయంలో తహశీల్దారు ఆనందరావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ నాగమణి, ఎంపిపి లక్ష్మీదేవి, పోలీస్ స్టేషన్లో ఎఎస్ఐ రామచంద్రయ్య, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఉపాధ్యాయులు కళ్యాణి, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు సుధాకర్, ప్రసాద్, అల్లంపాడు గ్రామ సచివాలయంలో జిల్లా మైనారిటీ విభాగం సెక్రటరీ షేక్ మౌలాలి పంచాయతీ కార్యదర్శి కిషోర్, బోదవాడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు జిల్లా యువజన విభాగం సెక్రటరీ ప్రతాపరెడ్డి, పలు ప్రభుత్వ పాఠశాలలు, మర్రిపాడు, కంపసముద్రం ఎస్‌సి బాలుర బాలికల వసతి గహాలలో సంక్షేమాధికారులు అంకయ్య, అలీ సూర్యకుమారి జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. తహశీల్దారు కార్యాలయంలో పత్రికా విలేకరులకు తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర డైరీలను పంపిణీ చేశారు.


గిరిజన విద్యార్థులకు అయన సేవలు అపూర్వం

ప్రజాశక్తి-కావలి : తన జీవితమంతా గిరిజన బిడ్డల్ని గుర్తించి, వారి పెద్దలకు నచ్చచెప్పి, ఓనమాలు దిద్దించి, చదువు పట్లవారికి శ్రద్ధ కల్పించి ,ఎందరినో ఉన్నత విద్యావంతులుగా మలిచిన సహాయ గిరిజన సంక్షేమ అధికారి కేశంశెట్టి.అంకయ్యకు 75వ రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవాఅవార్డు లభించింది. శుక్రవారం కలెక్టర్ హరి నారాయణన్ చేతులమీదుగా ఉత్తమసేవా అవార్డును అందుకున్నారు. సాధారణ వసతి గహ సంక్షేమ అధికారిగా ఉద్యోగంలో చేరి,గిరిజన విద్యార్థుల ఉన్నతికి పాటు పడుతూ ఉద్యోగొన్నతిని సాధించి, జిల్లా సహాయ గిరిజన సంక్షేమ అధికారిగా ఈ అవార్డును అందుకోవడాన్ని హర్షిస్తూ, ఆయన విద్యార్థులు, స్నేహితులు, అధికారులు, సహచరులు, కింది స్థాయి సిబ్బంది అంకయ్యను ఘనంగా అభినందించారు.

ఉత్తమ ఎంపిడిఒగా అవార్డు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో అభివృద్ధి పథంలో నడిపించిన ఎంపిడిఒ మధుసూదన్ రావుకు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ హరినారాయణన్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపిడిఒ అవార్డును అందుకున్నారు. అవార్డులు బాధితులను పెంచుతాయని రానున్న రోజుల్లో మండలాన్ని అభివద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎంపిడిఒ అవార్డు అందుకున్న సందర్భముగా కార్యాలయ సిబ్బంది, మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

పీజీ సెంటర్ అధ్యాపకురాలికి రిపబ్లిక్ డే అవార్డు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెంటర్లో జువాలజీ శాఖాధిపతిగా పనిచేస్తున్న డాక్టర్ మీసాల సుశీల రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంసాపత్రం పొందారు. ఆమె పీజీ సెంటర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్గా విద్యార్థులను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టారు. యూత్ రెడ్‌క్రాస్ కన్వీనర్గా విద్యార్థులతో రక్తదానం చేయించడమే కాక వారికి ప్రాథమిక చికిత్స, విపత్తు నిర్వహణలలో శిక్షణ తరగతులు నిర్వహించారు. గత 5 సంవత్సరాల నుండి ఆమె చేస్తున్న కార్యక్రమాలకు గానూ రిపబ్లిక్ డే ప్రశంసాపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ చేతుల మీదుగా స్వీకరించారు. ఆమెను పీజీ సెంటర్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు కావలి రెడ్‌క్రాస్, సభ్యులు అభినందించారు.

అవార్డ్ అందుకున్న ఉపాధ్యాయుడు....

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలం చుంచులూరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డాక్టర్ మున్నెల్లి శివ శంకరయ్య గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ హరినారయన్ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. దారంతో వినూత్న రీతిలో చిత్రాలను తయారు చేయడం, తాళ పత్ర గ్రంథాల సేకరణ, వివిధ రచనలకు గానూ వారికి ఈ అవార్డ్‌ను అందజేశారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరచి రిపబ్లిక్ డే అవార్డుకు ఎంపికైన శివశంకరయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.

పలువురికి ప్రసంసా పత్రాలు

ప్రజాశక్తి-కావలి : రిపబ్లిక్ డే సందర్భంగా శుక్రవారం కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఉత్తమసేవలు అందించిన, ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం, కావలి సంక్షేమాధికారి నాగేశ్వరి, జలదంకి బిసి బాలుర వసతి గృహం, సంక్షేమాధికారి ఎం.జయరామయ్యలకు ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఆర్‌డిఒ శీనానాయక్ ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో కావలి డివిజన్ బిసి సంక్షేమాధికారి సుధాకర్, విశ్రాంత వసతి గృహసంక్షేమాధికారి, ఖాదర్ బాషా, సంక్షేమాధికారులు, సొల్మన్ రాజు, శ్రీకాంత్, విజయలక్ష్మి హాజరయ్యారు. సుధాకర్ మాట్లాడుతూ వసతి గృహ సంక్షేమ అధికారులుగా ఉత్తమ సేవలు అందించిన నాగేశ్వరీ, జయరామయ్య ప్రశంసాపత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, వారిద్దరికీ అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. మరింత సేవాభావం, అంకిత భావంతో విధులు నిర్వహించి వసతి గృహానికి, బిసి వెల్ఫేర్ డిపార్ట్‌మెంటుకు, మంచిపేరు తేవాలని తెలియజేశారు.

బహిరంగ సభ విజయవంతానికి పిలుపు


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరులో 28వ తేదీన జరిగే రా కదిలిరా.. సభను విజయవంతం చేయాలని శుక్రవారం పట్టణంలోని రవితేజ కళ్యాణ మండపంలో ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి నాయకులు ఆత్మకూరు నియోజకవర్గ అన్ని మండల కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని సమావేశం నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గం అబ్జర్వర్ బుల్లెట్ రమణ, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజరెడ్డి, ఆత్మకూరు టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు రూరల్ అధ్యక్షులు సుంకర పెంచల చౌదరి, ఎఎస్‌పేట మండలం అబ్బూరి రమేష్ నాయుడు, సంఘం మండలం గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, చేజర్ల మండలం రావి లక్ష్మీనరసింహారెడ్డి, మర్రిపాడు మండలం ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కిలారి సుబ్రమణ్యం నాయుడు, టిడిపి రూరల్ కార్యదర్శి కేతా విజయ భాస్కర్ రెడ్డి, మండల అబ్జర్వర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : నెల్లూరు రూరల్ నియోజకవర్గం శ్రీ వేణుగోపాల స్వామి కాలేజ్ గ్రౌండ్‌లో జనవరి 28వ తేదీన నిర్వహిస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రా.. కదలి రా.. భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు పిలుపునిచ్చారు. ఆ సభకు తరలివెళ్లడానికి జన సమీకరణ తదితర ఏర్పాట్లు గురించి ఆయన అధ్యక్షతన శుక్రవారం కలిగిరి క్యాంప్ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిచైర్మన్ చెంచలబాబు యాదవ్, పరిశీలకులు వికాస్ హరికృష్ణ, 8మండలాల పరిశీలకులు, అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి

- ఆత్మకూరు రైతు కిసాన్ మోర్చా


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు దేశ వ్యాప్తంగా 500 ప్రజాసంఘాల నిరసనలు ట్రాక్టర్ల ర్యాలీలు, టైరు బండ్లతో ర్యాలీలు నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ బస్టాండ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, తెలుగు రైతు సంఘం కార్మిక సంఘాలు, అంగన్‌వాడీ సంఘం, ఆవాజ్, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం కార్యకర్తలు నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ న్యాయవాది శేషారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అయిందన్నారు. ఈ 75 సంవత్సరాల ఈ రాజ్యాంగ పరిపాలనలో ఈ రోజున మళ్లీ తిరిగి మనం రైతు సమస్యలపై ధర్నాలు, నిరసనలు, ప్రదర్శనలు చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి పట్టిందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఉరివేసుకునే చట్టం తీసుకువచ్చిందో ఆ చట్టానికి వ్యతిరేకంగా సంవత్సరం రోజులపాటు అనేక మంది రైతులు వెనక్కి మళ్లించే ఏర్పాటు చేశారు. ఆరోజు ప్రజా ఒత్తిడికి ప్రజా ఉద్యమానికి లొంగి మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిందన్నారు. ఆ తర్వాత ఆ చట్టంలో వారు ఇచ్చిన హామీలలో ఒకటి తాము మద్దతు ధర ప్రకటిస్తామని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసు ఆధారంగా మద్దతు ధర ప్రకటిస్తామని తెలిపారు. ఏదైతే వ్యవసాయానికి ఒక ఎకరాకి ఎంత ఖర్చవుతుందో ఆ ఖర్చుకు దాంట్లో 50శాతం ఎక్కేసి గిట్టుబాటు ధర నిర్ణయించాలని సోమనాథన్ కమిషన్ సిఫారసు చేసిందన్నారు. కానీ ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి మద్దతు ధర ప్రకటించ లేదన్నారు. అమరులైన రైతాంగానికి నష్టపరిహారం చెల్లిస్తామని, ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. వెంటనే చెప్పిన హామీలను వెంటనే అమలు పరచాలని లేనిపక్షంలో ఉద్యమాలకు సిద్ధమవుతారని తెలిపారు. కార్యక్రమంలో కౌలు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి, తెలుగు రైతు సంఘం నాయకులు చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణ ప్రసాద్, కృష్ణ మోహన్, సిపిఎం నాయకులు డేవిడ్ రాజు, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, ఆవాజ్ రాష్ట్ర నాయకుడు పఠాన్ బాషా, అంగన్‌వాడీ సంఘం నాయకురాలు రమణమ్మ, ప్రజా సంఘాల నాయకులు నాగేంద్ర, కత్తి పుల్లయ్య, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ సంధాని భాషా, టిడిపి మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరి



పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత ఎం.వెంకయ్య నాయుడుకు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి చెంచలబాబు యాదవ్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉదయగిరి శాసనసభ్యునిగా, కేంద్రమంత్రిగా, భారత ఉపరాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన నెల్లూరు జిల్లా ముద్దుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడుకు భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు ఇవ్వడం తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు.



రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి-బండగానపల్లె మార్గంలో అసంపూర్తిగా ఉన్న ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఎంపిటిసి కాకు విజయ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని బండగానిపల్లి సచివాలయంలో సిబ్బందికి రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్యతో పాటు ఆమె వినతి పత్రం అందజేసి మాట్లాడారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా ఏళ్ల తరబడి రోడ్డు నిర్మాణం అసంపూర్తిగానే ఉందన్నారు. జిల్లా అధికారులు పరిశీలించినప్పటికీ రోడ్డు అసంపూర్తిగానే ఉండడంతో ప్రజలు అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా కొండ కింద గ్రామాల ప్రజల ఆరోగ్య విద్యను అందించేందుకు తక్షణమే ఆగి ఉన్న మూడు కిలోమీటర్ల నిర్మాణం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు సిపిఎం పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌లో పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కరటంపాడులోని ఎల్ త్రీ పి సుబ్బరాయుడు ఎటిఎం మోడల్ డంపింగ్ యార్డ్‌లో వేసిన ఎటిఎం మోడల్ ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని రాష్ట్రస్థాయి విఐపి హర్ష, ఎపిసిఎన్ఎఫ్ జిల్లాస్థాయి అధికారులు అడిషనల్ డిపిఎం మునిరత్నం, ఆర్‌టిసి రీజినల్ టెక్నికల్ కోఆర్డినేటర్ రవిచంద్ర ప్రసాద్ పరిశీలించారు. వారితో పాటుగా ఎం టి వెంకటలక్ష్మి, ఎంసిఆర్‌పిలు డి కాశి, వీరనారాయణ, పద్మ, ఎంసిఎలు అరుణ, అర్చన, మోడల్ మేకర్స్ ఈ శ్రీనివాసులు, ఎస్.ప్రసాద్, ఐసిఆర్‌పి దొరసానమ్మ, సిహెచ్ తిరుపతయ్య, ఎం పెంచలమ్మ పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాజ్యాంగం అమలు పరచాలి




నినాదాలు చేస్తున్న దళిత నాయకులు

ప్రజాశక్తి-కావలి : రాష్ట్రంలో జగనన్న రాజ్యాంగం అమలు పరచడం ఇప్పటికైనా ఆపి, అంబేద్కర్ రాజ్యాంగం అమలు పరచాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ రిపబ్లిక్ డే సందర్భంగా 75 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినోత్సవం అని తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలుపరచకుండా వ్యక్తిగతంగా జగనన్న రాజ్యాంగం అమలు పరుచుతున్నారని అధికారులు బడుగు బలహీన వర్గాలను అణచివేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం 342 అర్టికల్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుండి నేరుగా ఎస్‌సి కార్పొరేషన్‌కు రావాల్సిన డబ్బులు 4సంవత్సరాల పదినెలల్లో 43వేల కోట్ల రూపాయిలు దళిత గిరిజనుల సంక్షేమానికి ఖర్చుపెట్టకుండా జగనన్న వ్యక్తిగత రాజ్యాంగం రాసుకొని అధికారుల ద్వారా సంక్షేమ పథకాల నిధులు అన్ని కూడా అమ్మఒడికి వేశారని తెలిపారు. దళిత గిరిజనులకు 1బి ఇవ్వవద్దని తహశీల్దార్‌లకు ఆదేశాలు ఇవ్వడం దుర్మార్గమైన విషయమన్నారు. తిప్పలో జరిగే రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఎంఎల్ఎ సహకారం అందిస్తున్నారన్నారు. దళిత గిరిజన భూముల్లో గ్రావెల్ ఎత్తి భూములను సర్వానాశనం చేస్తున్నారని తెలిపారు. ఇదే జగనన్న రాజ్యాంగం అన్నారు. బడుగు వర్గాలు అందరు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పి అంబేద్కర్ రాజ్యాంగం కోసం ఉద్యమించాలని తెలిపారు. కార్యక్రమంలో యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, ఎంఆర్‌పిఎస్ నాయకులు జరుగుమల్లి విజయరత్నం, చౌటూరి లక్ష్మయ్య, ఆలూరి బ్రహ్మయ్య, ఏ కిరణ్‌కుమార్, ఇంకా దాదాపు 100మంది పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

'ఇంటూరి'కి సీటు ఖరారు.?

- తెలుగుదేశం ఆఫీసులో స్వీట్లు పంపిణీ

- కార్యకర్తలతో కోలాహలంగా మారిన టిడిపి కార్యాలయం



ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టికెట్ ఇంటూరి నాగేశ్వరరావుకు ఖరారైయిందని తెలిసింది. ఇంటూరి నాగేశ్వరరావు ప్రస్తుతం కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. ఈమేరకు పార్టీ అదిష్టానం నుంచి సంకేతాలు అందాయి. ప్రకాశం జిల్లాకి చెందిన శాసనసభ్యులు ద్వారా సంకేతాలు అందినట్లు తెలిసింది. ఈ సంకేతాలతో కందుకూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు శుక్రవారం మధ్యాహ్నం ఆనందంతో స్వీట్లు పంచుకున్నారు.ఇంటూరికి టికెట్ కేటాయింపుపై త్వరలోనే తెలుగుదేశం పార్టీ అధిష్టానం నుంచి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ టికెట్ కోసం ఇంటూరి నాగేశ్వరరావు తో పాటు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు మరో నేత కోటపాటి జనార్దన్ రావు ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. ముగ్గురు నేతల మధ్య పోటాపాటి ప్రయత్నాలు సాగుతూ వస్తున్నాయి. గత ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత క్రియాశీలక రాజకీయాలకు దాదాపు దూరంగా ఉన్న పోతుల రామారావు ఇటీవల కొద్ది కాలంగా మరోసారి టికెట్ దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆయనకు నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తల్లో అంతగా మద్దతు లేదు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గానికి చెందిన కోటపాటి జనార్దన్ రావు కందుకూరులోనే మక్కాం వేసి పార్టీ టిక్కెట్ కోసం తీవ్రంగానే ప్రయత్నిస్తున్నారు.పోటాపోటి నేపథ్యంలో ఇంటూరి నాగేశ్వరరావుకే టిక్కెట్ ఖరారవుతుందనే సమాచారంతో నియోజకవర్గంలోని ఆయన అభిమానులు అనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.

కుట్టు మిషన్లు అందజేత

ప్రజాశక్తి-కావలి : పెన్షనర్స్ భవనంలో గత 4నెలలుగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా 27 కుట్టు మిషన్లు శుక్రవారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అందజేశారు. దాతలకు అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య, కార్యదర్శి సాయిరాం సింగ్, కోశాధికారి ఏపూరు వెంకయ్య, కార్యవర్గ సభ్యులు, పెన్షనర్ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.